# వంటొచ్చిన మొగుడు

## చెల్లూరి సీతా రాజేశ్వరరావు

పతి విస్తరంతా కలియచూశాడు. వడ్డింపబడిన ఆ పదార్థాలు తెలుసుకునేటందుకు తన యం.కాం, చదువుపయోగపడదనిపించింది

సర్వర్‌ని పిలిచాడు "ఇది అన్నమా? గడ్డా?"

జోకు వేసినట్లు నవ్వాడు సర్వర్. తెలుగు హాస్యనటుల్లా గోంగూనవ్వాడు. "భలేవారు సార్! గడ్డి యింకా ప్రియం. మూడుకిరాదు."

దానికి ప్రక్క టేబిల్ మీద మేస్తున్న శాల్తీలు చెకచెక నవ్వాయి. పతి వెయ్యి మిర్చి బజ్జీలు తిన్నంత మండిపోయి "నువ్వేం వడ్డించావో చెప్ప గలవా?" అరచాడు.

"తెలియదు సార్! కుక్‌ని పిలవనా?"

వాడితో ఏం మాట్లాడినా వ్యర్థమనిపించి ఎంగిలిచేత్తో కౌంటర్ దగ్గరకి నడిచాడు. పర్వతం లాంటి ముసలి అయ్యరు 'హిందూ' చదువు కుంటున్నాడు.

"అన్నం పేరుతో చెత్త అమ్ముతావా?" అంటూ ఆవేశంగా ప్రారంభించి, హెల్త్ యిన్స్పెక్టర్‌కి రిపోర్టుచేస్తాను" దగ్గర ఆగేడు పతి.

రాణి వెంటనే యింటికి వెళ్లిపోయింది. భర్త వంటలు నేర్వడం, చేయడం ఒకప్పుడు గర్వించినా ఆమె యిప్పుడు బాధపడుతోంది. ఇల్లాలిగా తన హోదా, అంతకుమించి అంతస్తుదెబ్బతింటోందని గ్రహించింది.

"అయినచేసేది ఇదేభోజనం! అయ్యా...నేను చేసేది వ్యాపారం. విందు భోజనంలా ఎలా వుంటుంది?"

నలుగురు పోగయ్యారు. సగం ఇటు సగం అటు వాదించుకున్నారు. సీర్సమొచ్చింది ఆరంభ శూరులు కనుక సాగిపోయారు.

"ఇక హోటల్ భోజనంచేస్తే ఒట్టు!" పతి ప్రతిజ్ఞ!

పతి రోడ్డెక్కాడు. ఆ రోజు ఏకాదశని గుర్తు వచ్చింది. ఉపవాసం చేసినట్లయిందనుకున్నాడు. నడుస్తున్న కొద్దీ పతి ఆకలి పెరగసాగింది ఈ వేడిమీద నెలదాటినా పుట్టింటి నుంచిరాని రాణిని తిట్టేసుకున్నాడు.

కిళ్ళీకొట్టు దగ్గర అరడజను అరటిపళ్ళు తిని బటర్ మిల్కు త్రాగడంతో ఆకలి సెలవు తీసుకుంది. టైం రెండయింది. సెలవురోజు. టౌన్‌లో నెంబర్ వన్ చెత్త సినిమాలు ఆడుతున్నాయి. కాస్సేపు ఏంచేయాలో తోచలేదు!

బుక్‌షాపులోకి నడిచాడు. పుస్తకాలు తిరగేస్తూండగా కుమారి అచ్చిమాంబా మంగతాయారు రాసిన 'వంట చెయ్యడం ఎలా?' శ్రీమతి గోవర్ధనం పుల్లారావు రచన 'వంటింటి చిట్కాలు' కనిపించాయి. వాటినికొని యింటికి వెళ్లాడు.

ఆసక్తిగా చదివాడు. వంట చెయ్యడం తినడం కంటె సులువని కుమారి అచ్చిమాంబా మంగతాయారు హామి యివ్వడం, గోవర్ధనం పుల్లారావు 'వంట చెయ్యడం ఓ కళనడం' పతికి ధైర్యమొచ్చింది,

తనే వంట చేసుకుంటె?

సాయంత్రం ప్రారంభించాడు. ఆలుగడ్డ కూర, సాంబారు పెడదామనకున్నాడు. ఆలుగడ్డలు తరుగుతూండగా చెయ్యి తెగింది. స్టౌమీద వేడి గిన్నె దింపడంలో చెయ్యి కాలింది. రాణిని స్పీడ్‌గా మళ్ళీ తిట్టేసుకున్నాడు.

రాత్రి ఎనిమిదింటికి విస్తరి ముందుకూర్చున్నాడు. అనుమానంగా నోట్లో పెట్టుకున్నాడు.

ఆశ్చర్యం! వంట పాడుగాలేదు. అద్భుతంగా వుంది. విందు భోజనంలాచేసి బ్రేవ్ అని త్రేన్చాడు.

'ఇంతటి విద్య చేతిలో పెట్టుకుని నానాగడ్డి తిన్నాడు! ఛ...ఛ...అంతా ప్రారబ్ధం! ఆ రోజు వాడితో పోట్లాడటం మంచిదే అయింది. తన విద్య బయటపడింది.

మర్నాడుదయం గుత్తి వంకాయ కూర వండాడు చల్లపులుసు కూడ పెట్టాడుపతి. తన తప్పు తనకి తెలియకపోవచ్చును. హోటలుకూడు తిని చెడిన నోటికి వంట బాగా వున్నట్లు అనిపిస్తోందేమో? తన వంట బాగు తెలియాలంటే ఎవరయినా తినాలి!

అతడికి సుబ్బారావు జ్ఞాపకం వచ్చాడు. సుబ్బారావుకొలీగ్. పై వాటాలో వుంటున్నాడు. ప్లేటులో వంకాయకూర పెట్టి మేడమీదకి వెళ్ళాడు.

సుబ్బారావు అప్పుడే భోజనం ముందు కూర్చుంటున్నాడు! మీనాక్షి వడ్డిస్తోంది.

"రండి. అన్నయ్యగారూ!" పతినిపిలిచింది.

మీనాక్షి ముందు కూర యివ్వడానికి సిగ్గుపడ్డాడు మరి యిక్కడదాకావచ్చి తిరిగిపోతే ఎలా?

"సరదాగా కూరచేశానోయ్! రుచిచూడు!" ప్లేటు అక్కడపెట్టి పరుగుతీశాడు!

పతి ఆఫీసు బయలుదేరుతూంటే సుబ్బారావు కలిశాడు. "నిజంగా! ఆ కూరనువ్వే వండావా? లేక మా చెల్లెలు వచ్చిందా?"

"మీ చెల్లెలువస్తే తాళం వేసుకుని రావడం ఎందుకు?"

"నిజమే! నువ్వు బాగా వండగలవురా? మా ఆవిడ కూడా మెచ్చుకుంది?" సుబ్బారావు ప్రశంసించాడు.

పతికి తన మీద నమ్మకం కలిగింది. వంటింటి సాహిత్యాన్ని పూర్తిగా పఠించాడు! ఎక్స్పెరిమెంట్లు చేశాడు.

పతికి వంటలో అసాధ్యమైనదిలేదు. పరమాన్నం నుంచి పనసకాయ కూరదాకా వండిపడేస్తున్నాడు.

"సోమవారం వస్తున్నాను" రాణి పుత్తరం రాసింది.

భార్య రావడం అతడికి యిప్పుడు సంతోషంగా లేదు. రాణివస్తే తన వంట దెబ్బ తినవచ్చు.

"రాణీ! వెళ్ళక వెళ్ళక వెళ్ళావు. కాసిని



రోజులు వుండిరా! నువ్వు లేకపోయినా యిబ్బందిగా లేదు"

అంటూ భార్యకి వుత్తరంరాసి పడేశాడు. తన వంట గురించి కూడ రాద్దామనుకున్నాడ . . . మరదళ్ళు, బావ మరదలు వేళాకోళం . . . రాయలేదు.

రాణికీ వుత్తరం అనుమానం కలిగించి . . ఇంతదాకా 'రా...రా' అంటూ పుత్తరాలు, . .

గాంలు కురిపించిన మనిషి యింకా వుండమనడం ఏమిటి?

రాణి బోలెడు సీరియల్స్ చదివింది. తెలుగు సినిమాలు రెగ్యులర్‌గా చూస్తుంది.

ఆ విజ్ఞానంతో సొంతంగా ఆలోచించింది.

తను లేనప్పుడు భర్త కథ నడిపిస్తున్నాడు.

ఎవరి వలలోనో పడిపోయాడు.

ఎదురింటి గిరిజ అందమైనది.

తను లేకపోవడం అవకాశం కుదిరింది. జత కలిసింది. తనువస్తే అడ్డు అందుకే రావద్దన్నారు.

రాణి వెంటనే ఎక్స్‌ప్రెస్ ఎక్కింది.

. . . కేస్‌లో రాళం తీసింది.

అప్పటికి మధ్యాహ్నం రెండు గంటలయింది. రాణికి ఆకలిగా వుంది ఇప్పుడు వండుకోవాలిరా భగవంతుడా' అనుకుంటూ స్నానంచేసి, వంటింట్లోకి వెళ్ళింది.

అన్నం కూర పులుసు వున్నాయి.

రాణికి తాత్కాలికంగా సంతోషం కలిగినా 'ముద్ద' దిగలేదు గిరిజమీద అనుమానం బలపడింది. తను లేనపుడు వండిపెడుతూందేమో?

భోంచెయ్యగానే నిద్రపోలేదు. పొరుగింటికి పెత్తనానికి పోయింది. మొగుడి గురించి తెలుస్తుందని.

నాలుగైనా రాజా సమాచారంరాలేదు ఇంటికి వచ్చింది "ఎన్నాళ్ళనుంచి సాగుతోంది?" భర్త రాగానే మీదపడింది.

పతికి అరవ డబ్బింగు సినిమాలా అర్థం కాలేదు.

"మిమ్మల్ని వదిలిపోవడం బుద్ధి తక్కువే?" రాణీ ముక్కుచీదేసింది.

పతి భార్య ప్రక్కన కూర్చున్నాడు. "ఏమైందమ్మడూ?"

"ఆ వంట ఎవరు వండారు?"

"నీ పతి"

"అబద్ధాలాడకండి. మీకు వేపుడు కూడా రాదు"

"అది పూర్వజన్మలో. ఇప్పుడు ఎలాంటి వంటయినా వండి పారేస్తాం రాత్రికి ఏంవండాలో చెప్పు"

"కోడిగుడ్డు కూర చెయ్యండి"

"అంతేనా?"

పతి లుంగీ కట్టుకుని ముందర టీ పెట్టి భార్యకి యిచ్చి, వంటలో ప్రవేశించాడు.

రాణి కబుర్లు చెబుతూ కూర్చుంది.

కోడి గుడ్డు కూర, రసం తయారయ్యాయి. రాణి వాటిని రుచిచూసి నివ్వెరపోయింది.

మొగుడ్ని అనుమానించినందుకు నొచ్చుకుంది.

పాల నురుగులాంటి చీరలో, మల్లె పూలతో ప్రక్కన చేరింది రాత్రి. పతి వెన్నెల గురించి, పిల్లగాలుల గురించి మాట్లాడలేదు. బెంగుళూరు మిర్చితో ఎలాంటి కూరలు వండవచ్చో, క్యాబేజీ పప్పు ఎంత కమ్మగా వుంటుందో, కరివేపాకుప యోగాలు చెప్పసాగేడు.

"వంట వాడిలా ఏమిటాగోల? ఇది తిండి గురించి మాట్లాడుకునే సమయమా?" భర్తని కౌగలించుకుంది.

మర్నాడు రాణి లేచేసరికి పతి గరిట తిప్పుతున్నాడు. "నేను వచ్చాను కదండీ మీకెందుకు శ్రమ?"

"ఇందులో శ్రమేముంది? నువ్వు వండితే నా విద్య మూలబడుతుంది. నువ్వు వంటయ్యేదాకా సీరియల్స్ చదువుకో."

ఈ కొత్త స్వాతంత్ర్యానికి రాణి పొంగిపోయింది. "నా మొగుడికి వంటొచ్చునోయ్" మట్టూరా దండోరా వేసుకుంది.

రోజులు గడుస్తున్నాయి. రాణికి వంటబాధ లేకపోవడం చాలాహాయిగా వుంది. చుట్టుపక్కల మహిళాలోకం రాణి అదృష్టానికి తెగ మెచ్చుకుంటున్నారు. తమ మొగుళ్ళనికూడా వంట చెయ్యమని వేధిస్తున్నారు.

పతి ఆఫీసయిపోగానే యింటికి వచ్చేస్తున్నాడు. పూర్వంలా సినిమాకి, పేకాటకి పోవడంలేదు.

"ఓరోజు సాయంత్రం రాణి స్నేహితురాలు అనూరాధ వచ్చింది. రాణిమాట్లాడుతూకూర్చుంది.

"రాణీ! మెంతి మజ్జిగలో ఆవపెట్టనా? కొత్తిమీర వేయనా?" పతి గుమ్మంలోకి వచ్చి కేక వేశాడు.

ఎర్రటి తువ్వాలుతో వున్న పతినిచూసి "మీ వంటవాడా? బాగా చేస్తాడా?" అనూరాధ అడిగింది.

రాణి మొగుడని చెప్పలేకపోయింది.

"మంచివాడేనా? చేతివాటం వుందా? మా వంట వెధవ వుత్త దొంగ పీనుగ. ఎన్ని దాటించేస్తున్నాడో! మరొకడు దొరక్క వీడ్నే భరిస్తున్నాం. ఈ వంట వెధవకి ఎన్ని పెట్టినా తృప్తి వుండదు.

రాణిముఖం అప్పడమైపోయింది. వెర్రిగా నవ్వుతూ కూర్చుంది. అనూరాధవెళ్ళాక మొగుడి మీద గయ్‌మంది.

"మీరు వంటలు మానేయండి. నలుగురి ముందు అప్రదిష్టగా వుంది. ఎవరుచేసే పని వారే చేయాలి"

పతి వినలేదు. వంట మాననన్నాడు. మనం ఒకర్ని లెక్క చేయక్కర్లేదన్నాడు.

రాణి పుట్టింటికి పోతానంది. (బెదిరింపు) "మీ అమ్మానాన్నపై దృష్టి పడిందేమో వెళ్ళిరా"

ఆమె హతాశురాలైంది.

పతి ఆఫీసులోనివారంతా కుటుంబాలతో వన భోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. ఉదయమే బస్సులో గోదావరి దాపులో వున్న తోటకి చేరుకున్నా, ఎనిమిదయినా వంటవాడు రాలేదు. అందరూ కాఫీకోసం అల్లాడిపోతున్నారు.

సుబ్బారావు పతికి వంట వచ్చునని నలుగురికీ చెప్పాడు. లాగించేయి గురూ! అంతా బలవంతం చేశారు.

పతి సంతోషించాడు. లుంగీ చుట్టుకుని గాడిపొయ్యిదగ్గరకి వెళ్ళాడు. ఉప్మా చేసి కాఫీ పెట్టాడు.

అందరూ ఉప్మాని భోజనంలా తినేశారు.

పతికి ప్రశంసలు.

మిగతా మగాళ్ళు జాలీగా పేకాడుకుంటూ, తిరిగివస్తుండగా తనమొగుడు గరిట తిప్పడం రాణికి అదోలావుంది. కొంతమంది ఆమెని వేళాకోళం చేస్తున్నారు.

రెండింటికి అందరూభోజనాలకి కూర్చున్నారు.

లేటుగా అప్పుడే వచ్చిన మిసెస్ ధర్మలింగం "వంట బాగుంది. రేపు నా కిరీన పెళ్ళికి వంట వాడ్నే పిలుస్తాను. వెళ్ళేముందు చెప్తా" అన్నది మాలతితో.

"మనరాణీ మొగుడే" అంది మాలతి."ఉద్యోగం మాని వంటలు చేసుకుంటున్నాడా?" అంతా ఘొల్లుమన్నారు

రాణి వెంటనే యింటికి వెళ్ళిపోయింది. భర్త వంటలు నేర్వడం, చేయడం ఒకప్పుడు గర్వించినా ఆమె యిప్పుడు బాధపడుతోంది. ఇల్లాలిగా తన హోదా, అంతస్తు దెబ్బ తింటోందని గ్రహించింది. రాత్రి పతి రాగానే వంటలు మానేయని హెచ్చరించింది.

పతి వినలేదు. రాణి భర్తతో మాట్లాడటం మానివేసింది. పతి వంటల వ్యామోహం వల్ల ఇంటి ఖర్చులు పెరిగాయి. తినిపోయే బంధువులు ఎక్కువయ్యారు. 'నీ వంట అమృతంరా' అంటూ పొగిడి కోర్టుపక్షులు శాశ్వతంగా యింట్లో మకాం పెట్టారు. ఇల్లు తిరునాళ్ళయింది.

ఇద్దరి మధ్య కీచులాటలు పెరిగాయి.

శిల్పాంజలి భర్తకి యిక్కడికి ట్రాన్స్‌ఫర యిందని తెల్సి రాణి వారింటికి వెళ్ళింది. స్నేహితురాలితో తన బాధ చెప్పుకుంది!

"అలాగా... నేను చూస్తాలే! మావారితో చెప్తాను. ఆఫీసరుగారి మాట వింటాడులే!" శిల్పాంజలి హామీ యిచ్చింది!



## కాలం విలువ

"ఆ భాస్కరరావు మూడు గంటల నుంచీ ఉపన్యసిస్తున్నారు. దేని మీద?" అడిగాడు కిరణ్, కమల్‌ని.

"కాలమూ దాని విలువ" అనే విషయం మీద..." చెప్పాడు కమల్.

—సి. హెచ్. చెన్న కేశవరావు (నందిగామ)





**బిచ్చం**

"అమ్మా ధర్మం...పట్టెడన్నం పెట్టుతల్లీ" బిచ్చగాడు అరుస్తున్నాడు.

"చెయ్యి ఖాళీలేదు, అలా పైకెళ్లు" అంది అన్నపూర్ణ.

"నీ చెయ్యి ఖాళీ లేకపోతే మీ ఆయన్ని పంపించు తల్లీ" అన్నాడు బిచ్చగాడు.

-ఎం. రాధాకిషన్ (అశ్వారావుపేట)

రాణికి చెయ్యి జారిన తన స్థానం ఆక్రమించాలని పట్టుదలగా వుంది. తన మొగుడు గురించి సగర్వంగా చెప్పుకోవాలి!

"అయ్యగారు పిలుస్తున్నారు!" పతి ఆఫీసుకి రాగానే జవాను చెప్పాడు

ఆఫీసరు గదిలోకి వెళ్ళాడు. అక్కడ స్టెనో డైసీ, పియ్యే సుషమ వున్నారు!

"రావయ్యా పతీ... నిన్న నోటు యిలా రాసేవేమిటి? పై వాళ్ల నాకు అక్షింతలు వెయ్యాలనా? నీకు వంటల్లో వున్న ప్రతిభ ఆఫీసు పనిలో వుండదా?" నవ్వుతూ గద్దించాడు.

డైసీ, సుషమ నవ్వడం పతికి అవమానంగా తోచింది.

వారంగడిచింది. 'కుక్' అనేది పతికి ఆఫీసులో నిక్‌నేమ్‌గా తయారయింది. పతీ అని ఎవరు పిలవడంలేదు. పతి ఎంత జాగ్రత్తగా పని చేస్తున్నా ఆఫీసరు రంధ్రాన్వేషణచేస్తూ నలుగురిలో అక్షింతలు వేస్తున్నాడు

అనుకోకుండా ఆ వేళ పావుగంట ఆలస్యమైంది. ఆఫీసరు హాల్లోనే వున్నాడు. 'వెల్‌కం మిస్టర్ కుక్! ఏం వండావు బాబూ! ఇది ఆఫీసనుకుంటున్నావా, పెళ్ళివారిల్లు అనుకుంటున్నావా? ఉద్యోగం యిష్టంలేకపోతే మానేసి హోటలు పెట్టుకో? లేదా నీ భార్యని వుద్యోగం చెయ్యమని, నువ్వు యింట్లో భార్యగా వంటా వార్పూ చూసుకో...

హాలంతా నవ్వులు! పతి ఆ షాక్ భరించలేక సెలవు పెట్టి యింటికివెళ్ళిపోయాడు. అందరూ కావాలని ఉడికిస్తున్నారు. అవమానిస్తున్నారు.

ఇదంతా వంట వల్ల!

రాణి యింట్లోలేదు. నిండా దుప్పటి కప్పుకుని మంచం ఎక్కేశాడు. అవమానంతో సెగలూ పొగలూ వచ్చేస్తోంది.

"ఇంకా వంటవలేదా?" రాణి రాత్రిరాగానే అడిగింది.

"నేనేం వంటవాణ్ని కాదు". ఇంక వంట నీ డ్యూటియే!" అరచాడు.

ఠక్కకుదిరింది అనుకుంది. వంటచేసి పిలిచింది "మీ వంటలా వుండదు లెండి"

"అదే నన్ను అందరిలో గాడిద చేసింది. ఇక వంటలు చెయ్యను"

"శపథాలు చెయ్యకండి శ్రీవారూ! నెలకి మూడ్రోజులు మీరు, మిగతా రోజులు నేను!" రాణి గోముగా అంది.

పతి అంగీకరించాడు. ✱


**Join at Once**

BEST RESULT: VERY LOW FEE!!
EFFICIENT POSTAL COACHING!!!

# POPULAR & EFFICIENT EDUCATIONAL INSTITUTE IN THE WORLD!

**Recognised and Affiliated with I.A.E., I.B.A.M & COM. UNIVERSITY**

1. M.B.A., M.B.M., A.M.I.B.M., D.B.A., D.B.M., L.L.B. & B.G.L. (All degree Holders are eligible)
2. MYSORE/ANDHRA B.A., B.Com. & ANDHRA MATRIC (No Previous School or College study is required)
3. OSMANIA B.A., B.Com., (One sitting) (P.U.C./INTER Passed are allowed)
4. S.V. M.A., M.Com 5. COM. UNIVERSITY: INTER, D.Com, B.Com, B.Com (Hons) & M.Com. (No previous School/College study is required)
6. A.M.I.E. (Civil/Mech/Electrical) & A.M.I. Mech. E Equalent to B.E. (S.S.L.C., S.S.C., H.S.C., P.U.C., INTER PRE-DEGREE, ENGG. DIPLOMA HOLDER, B.Sc. Passed/Failed are eligible) 7. BANK OFFICER/CLERKS
8. ACCOUNTANCY 9. ALLOPATHY 10. SERVICE COMMISSION 11.. HIGHER SECONDARY.

*For full particulars please send Rs. 3/- by M.O.*

**GUARANTEE CERTIFICATE WILL BE ISSUED**

**SRI MURUGAN TUTORIALS**

(Estd. : 21-3-1952 Govt. Regd. No.: 3072) H.O: RISHIVANDIYAM, 606 205-TAMILNADU

REGIONAL OFFICE 41, ARCOT ROAD, KODAMBAKKAM MADRAS-600 024 PHONE: 426460